# ప్రజలు - నివాసప్రాంతాలు

పాఠం 7

## కీలక భావనలు

- నివాస ప్రాంతం: ఒక ప్రదేశంలో మన నివాస స్థలాన్ని, మన జీవితాలను ఏర్పరచుకున్న పద్ధతిని "నివాస ప్రాంతం" అందురు.
- నివాస ప్రాంతాన్ని ఏర్పాటు చేసుకోవటానికి చూడవలసిన మౌలిక విషయాలు: ప్రదేశం, పరిస్థితి, ఆ ప్రదేశం చరిత్ర.
- ప్రదేశం: ఇది ఒక ప్రాంతం యొక్క లక్షణాలును అనగా మిట్ట పల్లాలు, నీటి అంశాలు, నేల రకాలు, భద్రత, ప్రకృతి శక్తుల నుంచి రక్షణ వంటి అంశాలను తెలుపుతుంది.
- పరిస్థితి: ఒక ప్రదేశానికి, వేరొక ప్రదేశంతో ఉన్న సంబంధాలను ఇది తెలియజేస్తుంది.
- చరిత్ర: ఒక ప్రదేశం యొక్క గత కాలాన్ని గురించి ఇది తెలియజేస్తుంది.
- మహా నగరాలు: కోటి జనాభాకు మించి వున్న నగరాలు.
- మెట్రోపాలిటన్ నగరాలు: పది లక్షలు – కోటి మధ్య జనాభా గల నగరాలు.
- క్లాస్ 1 నగరాలు: ఒక లక్ష – పది లక్షల మధ్య జనాభా గల పట్టణాలు.
- పట్టణాలు: 5000 నుంచి ఒక లక్ష మధ్య జనాభా వున్న పట్టణ ప్రాంతాలు.
- రెవెన్యూ గ్రామాలు: నిర్దిష్ట సరిహద్దులు ఉన్న గ్రామాలు.
- ఆవాస ప్రాంతాలు (హామ్లెట్): రెవిన్యూ గ్రామం లోపల గల కొన్ని ఇళ్ల సముదాయం.
- విమానాశ్రయ నగరాలు (ఏరోట్రొపాలిస్) – జెట్ యుగపు నగరాలు: ఒక పెద్ద విమానాశ్రయం కేంద్రంగా అభివృద్ధి చెందిన నగరాలను "విమానాశ్రయ నగరాలు" అందురు.
- పట్టణీకరణ: పట్టణ జనాభా పెరగటాన్ని పట్టణీకరణ అందురు.
- పట్టణీకరణ సమస్యలు: గృహ వసతి కొరత, కాలుష్యం పెరుగుతుంది, ఘన వ్యర్థ పదార్థాలు, మురుగునీరు పెరుగుతాయి, ప్లాస్టిక్ వినియోగం పెరిగి భూ కాలుష్యం ఏర్పడుతుంది, తాగు నీటి కొరత ఏర్పడుతుంది.

www.digitalsocialteacher.in

# 2 & 4 మార్కుల ప్రశ్నలు

**1. స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవడంతో మానవ జీవన శైలి ఎలా మారింది?**

i. స్థిర నివాసంవలన మానవ జీవన శైలిలో ఎన్నో మార్పులు వచ్చాయి.

ii. ఆహారం సంపాదించుకోవడం కోసం వాళ్లు చాలా దూరం తిరగాల్సిన పని తప్పింది.

iii. ఒకే ప్రదేశంలో ఎక్కువ కాలం నివసించడానికి వీలు కలిగింది.

iv. సేకరణ నుంచి ఆహారోత్పత్తి దశకు రావడం వల్ల స్థిర నివాసం అవసరం కలిగింది.

v. వ్యవసాయాభివృద్ధి వల్ల వీరు ప్రకృతిలోని రీతులను అవగాహన చేసుకున్నారు.

vi. నేత, కుండల తయారీ, లోహ పనిముట్లు తయారీ లాంటి వివిధ వృత్తులు పెరిగాయి.

vii. ఉత్పత్తి చేసే వస్తువుల రవాణా సంఖ్య పెరిగి వర్తకం పెరిగింది.

**2. ప్రదేశం, పరిస్థితి అంశాలను నిర్వచించండి. మీరు ఉంటున్న ప్రాంతం నుంచి ఒక్కొక్క ఉదాహరణ ఇవ్వండి.**

ఎటువంటి ప్రదేశాలు నివాస ప్రాంతాలుగా మారుతాయి అనే విషయాన్ని అర్థం చేసుకోవడానికి మూడు మౌలిక విషయాలు పరిశీలించాలి.

a) ప్రదేశం: ప్రదేశం ఒక ప్రాంత లక్షణాలను తెలియ చేస్తుంది-మిట్ట పల్లాలు, సముద్రానికి ఎంత ఎత్తులో ఉంది, నీటి వనరులు, నేల స్వభావం, భద్రత, ప్రకృతి వైపరీత్యాల నుంచి రక్షణ మొదలైనవి.

ఉదాహరణ: మా గ్రామం దక్కన్ పీఠభూమి ప్రాంతంలో కలదు. ఎక్కువ ఎర్ర నేలలు కలవు

b) పరిస్థితి: ప్రాంతాలు ఒంటరిగా ఉండవు. ఏదో ఒక విధంగా వాటికి ఇతర ప్రదేశాలతో సంబంధం ఉంటుంది. 'పరిస్థితి' ఇతర ప్రదేశాలతో కలిగివున్న సంబంధాలను తెలియ చేస్తుంది.

ఉదాహరణ: మా గ్రామం సమీపంలోని విజయనగర పట్నంతో రోడ్డు, రైలు మార్గాలు ద్వారా కలపబడింది.

c) ఆ ప్రదేశం చరిత్ర - ప్రతి ప్రదేశానికి ఒక చరిత్ర, సంస్కృతులు వుంటాయి.

**3. విమానాశ్రయ నగరం అంటే ఏమిటి? దాని నిర్మాణ స్వరూపం ఏమిటి?**

i. పట్టణ ప్రాంతంలో విమానాశ్రయాల వల్ల ఏర్పడే సౌకర్యాలు, సదుపాయాలు వల్ల ప్రజలు విమానాశ్రయం చుట్టు పక్కల స్థిర నివాసాలు ఏర్పర్చుకోనేవారు. ఇలా అభివృద్ధి చెందిన ప్రాంతాలను ''విమానాశ్రయ నగరాలు'' గా వ వ్యవహరిస్తారు.

ii. ఈ ప్రాంతాలలో రవాణా, కమ్యూనికేషన్, విద్య, ఆరోగ్య, వైద్య ఇతర సౌకర్యాలు ప్రజలకు అందుబాటులో వుంటాయి. హోటల్స్, షాపింగ్ మాల్స్, వినోదం, వ్యాపారం కొరకు సమావేశపు గ దులు మొదలైనవి కలిగి వుంటాయి.

**4. వివిధ ప్రాంతాలను భారతదేశ జనాభా గణన విభాగం ఎలా నిర్వచిస్తోంది? పరిమాణం, అంశాలరీత్యా వాటిని ఎలా వ్యవస్థీకరిస్తోంది?**

భారతదేశ జనాభా గణన కొన్ని ప్రామాణికాల ఆధారంగా నివాస ప్రాంతాలను వర్గీకరిస్తుంది. అవి:

*పట్టిక 3 : స్థాయీ క్రమంలో భారతదేశ నివాస ప్రాంతాలు*

| నివాస ప్రాంత రకం | ఉపయోగించిన ప్రామాణికాలు | ఉదాహరణలు |
|---|---|---|
| మహానగరాలు (Mega cities) | కోటి జనాభాకి మించి ఉన్న నగరాలు | ● ముంబయి మహానగర ప్రాంతం (1.84 కోట్లు)<br>● ఢిల్లీ మహా నగరం (1.63 కోట్లు)<br>● కోల్‌కతా మహా నగరం (1.41 కోట్లు) |
| మెట్రోపాలిటన్ నగరాలు/పదిలక్షలు దాటిన నగరాలు | పది లక్షలు – కోటి మధ్య జనాభా ఉన్న నగరాలు | ● చెన్నై (86 లక్షలు)<br>● హైదరాబాదు (78 లక్షలు)<br>● అహ్మదాబాదు (62 లక్షలు) |
| క్లాస్ 1 నగరాలు | ఒక లక్ష– పది లక్షల మధ్య ఉన్న పట్టణ ప్రాంతాలు | ● మీ టీచరు సహాయంతో ఈ కోవలో ఆంధ్రప్రదేశ్ నుంచి మూడు నగరాలను గుర్తించి వాటి జనాభా ఇవ్వండి. |
| పట్టణాలు | 5000 నుంచి ఒక లక్ష మధ్య గల జనాభా ఉన్న పట్టణ ప్రాంతాలు | ● మీ టీచరు సహాయంతో మీ చుట్టుపక్కల ప్రాంతంలో ఇటువంటి 3 పట్టణాలను పేర్కొని వాటి జనాభా ఇవ్వండి. |
| రెవెన్యూ గ్రామాలు | నిర్దిష్ట సరిహద్దులు ఉన్న గ్రామం | ● మీ టీచరు సహాయంతో మీ చుట్టుపక్కల ప్రాంతంలో ఇటువంటి 3 గ్రామాలను పేర్కొని వాటి జనాభా ఇవ్వండి. |
| ఆవాస ప్రాంతాలు | రెవెన్యూ గ్రామం లోపల కొన్ని (హామ్లెట్) ఇళ్ల సముదాయం | ● మీ రెవెన్యూ గ్రామాలు లేదా చుట్టుపక్కల ఉన్న రెవెన్యూ గ్రామాలలో ఒకటి, రెండు హామ్లెట్లను మీ టీచరు సహాయంతో గుర్తించండి. |

**Prepared by:**

**Rambabu Sunkari**

SA(SS)

ZPHS, Garudabilli

Vizianagaram Dt